క్లుప్తంగా

లే అవుట్‌లో హద్దురాళ్ల తొలగింపు


అక్రమ లేఅవుట్ తొలగింపు పర్యవేక్షిస్తున్న తహసీల్దార్

పామూరు: ప్రభుత్వ అనుమతులు లేకుండా లే అవుట్‌లు వేస్తే కఠిన చర్యలు చేపడతామని తహసీల్దార్ ఆవుల సురేష్ అన్నారు. స్థానిక కందుకూరురోడ్డు 167బీ జాతీయ రహదారి పక్కన అనుమతులు లేకుండా వేసిన లే అవుట్‌లలోని హద్దురాళ్లను గురువారం జేసీబీల సాయంతో తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ లేఅవుట్‌లు వేసుకోదలిచిన వారు కన్వర్షన్ చేయించుకుని ప్రభుత్వానికి చలానా కట్టి అనుమతులు పొంది నిబంధనల మేరకు లేఅవుట్‌లు వేసుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్ఐ మల్లికార్జున, వీఆర్‌ఓలు రఫీ అహ్మద్, మండ్లా శ్రీను, సర్వేయర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి


మాట్లాడుతున్న ఎంపీడీఓ లలిత

హనుమంతునిపాడు: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. ఏఓ క్రిష్టారావు, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యాలయ సిబ్బంది రఘురాం, మధుసూదన్‌రెడ్డి, కొండారెడ్డి ఉన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం


పుస్తక పఠనం చేస్తున్న పిల్లలు

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్యంలో గురువారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పాటలు, వక్తృత్వం, పద్య పోటీలు నిర్వహించడంతోపాటు పుస్తక పఠనం చేయించారు. తల్లితండ్రులు తమ పిల్లలని గ్రంథాలయానికి పంపాలని లైబ్రేరియన్ కోరారు.

ప్రజారోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం


బోదవాడలో వైద్యశిబిరంకు హాజరైన ప్రజలు


వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గఫార్


బొమ్మిరెడ్డిపల్లిలో మందులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి


కలికవాయలో మందులు అందజేస్తున్న వైద్యులు


శ్యాంసన్‌ను తన కారులో పొదిలికి తరలిస్తున్న ఎంపీపీ

● పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: పేదలకు రక్షణగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక పాతూరులోని 6వ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ దాసరి మురళీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద వర్గాలకు వరం లాంటిదన్నారు. ఆరోగ్య సురక్ష పథకం మంచి ఫలితాలను ఇస్తున్నట్లు కొనియాడారు.

మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ప్రజల ఇంటి ముంగిటకే నాణ్యమైన, మెరుగైన వైద్యాన్ని అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైద్య శిబిరంలో వైద్యులు పియార్షనంద, ఫణికుమార్ రోగులకు వైద్య సేవలు అందించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, కౌన్సిలర్లు దాసరి పద్మ, చింతం శ్రీను, చోప్పరపు తిరుపతయ్య, రామనబోయిన శ్రీను, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు. మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ లోకిరెడ్డి రమణమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో వైద్యులు జాస్మిన్, షరీఫ్, రేష్మాలు 365 మందికి వైద్య సేవలు అందించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శ్రీరామరక్ష

పామూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బోడవాడలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. డాక్టర్ విజయ్‌కుమార్, హరిబాబు, రవళిప్రియాంక, రవి కుమార్‌లు 472 వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. అనంతరం పౌష్టికాహార, మెడికల్‌స్టాల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో కోఆప్షన్ నాయబ్‌రసూల్, గట్లా విజయభాస్కర్ రెడ్డి, ఖాదర్‌బాషా, గోవిందు కొండారెడ్డి, తాళ్ల నాగేశ్వరరావు, తుమ్మా పిచ్చిరెడ్డి, సీహెచ్‌ఓ శ్రీధర్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, విజయభాస్కర్‌రెడ్డి, కె.రవికిరణ్‌శర్మ, బాలిరెడ్డి, కోటా వెంకట క్రిష్టారెడ్డి, చెంచయ్య, ఎం మాల్యాద్రి, సచివాలయ కన్వీనర్ నాగభూషణం, సూరిపోగు మాల్యాద్రి, ఎం బాలక్రిష్ణ, పీఎస్ స్వాతి, పి.సుప్రజ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ఆరోగ్యానికి శ్రీరామరక్ష

సింగరాయకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా లక్షలాది మంది పేదలకు ఎంతో మేలు కలిగిందని డీఐఎంహెచ్‌ఓ డాక్టర్ వాణిశ్రీ పేర్కొన్నారు. మండలంలోని కలికవాయలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 669 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ ధీరేందర్ కుమార్ తెలిపారు. కలికవాయ ఆరోగ్య కేంద్రాన్ని డీఐఎంహెచ్‌ఓ తనిఖీ చేశారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, వైస్ ఎంపీపీ సామంతుల రవి కుమార్‌రెడ్డి, సర్పంచ్ చిడిపూడి వెంకటరత్నం, మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, స్పెషలిస్టు డాక్టర్లు పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలం చిన్న కండ్లగుంట వైద్య శిబిరంలో 347 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు పెట్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి అనూష తెలిపారు. సర్పంచ్ షేక్ వస్నూరు, స్పెషలిస్టు డాక్టర్లు పాల్గొన్నారు.

మర్రిపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి సూచించారు. గురువారం కూచిపూడి హైస్కూల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యులు 461 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ హరిబాబు, ఎంఈఓ ప్రసాదురెడ్డి, సర్పంచ్ మాచేపల్లి కోటమ్మ హనుమంతరావు పంచాయతీ కార్యదర్శి గాయత్రి, మాచేపల్లి నాగయ్య, ఉప్పెలమూరి బాలచెన్నారెడ్డి రావులపల్లి నర్సింహారావు, సీహెచ్‌ఓ నాగేశ్వరరావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడిన ఎంపీపీ

కూచిపూడి హైస్కూల్లో వైద్య శిబిరానికి హాజరైన బోడెపోగు శ్యాంసన్ గుండె పోటుకు గురై పడిపోయాడు. వైద్యాధికారి కె.సంగీత ప్రథమ చికిత్స చేసి, మెరుగైన చికిత్స అందించకుంటే పరిస్థితి విషమించే అవకాశం ఉందని చెప్పారు. అక్కడే ఉన్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి తన కారులో శ్యాంసన్‌ను పొదిలి వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. దీంతో ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఎంపీపీని గ్రామస్తులు, బాధితుడి బంధువులు అభినందించారు.

జరుగుమల్లి: మండలంలోని పైడిపాడు సచివాలయం వద్ద శిబిరంలో 602 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ బెల్లం నిర్మల, మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జడా రిచర్డ్స్, సర్పంచి నాగినేని భాస్కర చౌదరి, ఎంపీటీసీ పుల్లగూర మధు, ఎంపీడీఓ కె.జలజాక్షి, సచివాలయ కార్యదర్శి జె.రవిబాబు, వైద్యులు జి.రేష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని ఆలకూరపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య శిబిరాన్ని చింతపల్లి హరిబాబు పర్యవేక్షించారు. ఐసీడీఎస్ స్టాల్‌ను సందర్శించారు. వైద్యులు 517 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రత్నజ్యోతి, డీటీ శ్రీనాథ్, వైద్యులతో పాటు నాయకులు లింగారెడ్డి సురేంద్రరెడ్డి, ఎంపీటీసీ బుర్లా అనూష, కృష్ణారెడ్డి, బ్రాహ్మణకాక శ్రీనివాసరావు, కార్యదర్శి సాంబయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


చిన్నకండ్లగుంటలో మాట్లాడుతున్న వైద్యురాలు


కూచిపూడిలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి


పైడిపాడులో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ నిర్మల


ఆలకూరపాడులో మందులు పంపిణీ చేస్తున్న చింతపల్లి హరిబాబు

డిగ్రీ కళాశాలను పరిశీలించిన నాక్ బృందం


నాక్ బృందంతో చైర్మన్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి తదితరులు

కనిగిరి రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నాక్ బృందం చైర్ పర్సన్ ప్రొఫెసర్ సుధాకర్ పత్ర, కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ రాజేంద్రన్ షణ్ముగం, డాక్టర్ సరస్వతి పటేల్‌లు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా నాక్ బృందానికి ప్రిన్సిపాల్ జె. ఉషారాణి, నాక్ కో ఆర్డినేటర్ డి. జయకుమారి కళాశాల గూర్చి, అభివృద్ధి గూర్చి తదితర విషయాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నాక్ బృందం కళాశాలల్లోని తరగతి గదులు, మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలు కంప్యూటర్స్ తదితర అంశాలను పరిశీలించారు. కళాశాల పూర్వ విద్యార్థుల కమిటీతో నాక్ బృందం మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, కళాశాల పూర్వపు విద్యార్థుల కమిటీ, అభివృద్ధి కమిటీ సభ్యులు రాచమల్ల శ్రీనివాసులరెడ్డి, ఎస్‌కే జంషీర్, బత్తుల రుషేంద్ర, సూరసాని చంద్రశేఖర్‌రెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, గిరిష్ కుమార్, యు వెంకటేశ్వర్లు, పాలూరి రంజిత్ కుమార్, సాయి బ్రహ్మం, రామసుబ్బారెడ్డి, ఉండేలా సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

శనగ పంటకు బీమా

జరుగుమల్లి: శనగ పంటకు ప్రభుత్వం కల్పించిన బీమాను రైతులు వినియోగించుకోవాలని ఏఓ డి.యుగంధరరెడ్డి సూచించారు. జరుగుమల్లి మండల పరిషత్ సమావేశం గురువారం ఎంపీపీ బెల్లం నిర్మల సత్యన్నారయణ అధ్యక్షతన నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ.. జెజి-11 రకం, కెఏకె-2 రకం శనగలు అందుబాటులో ఉన్నాయని, రైతులకు 40 శాతం సబ్సిడీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. జరుగుమల్లి మండలానికి 3500 క్వింటాళ్ల కాక్-2 రకం విత్తనాలు, 2 వేల క్వింటాళ్ల జేజీ-11 రకం విత్తనాలు అవసరమవుతాయని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ఎంపిడిఓ కె.జలజాక్షి, వైస్ ఎంపీపీ పులి భిక్షాలు, ఎంపీటీసీలు బెల్లం భానుప్రియ, పాటిబండ్ల భవాని, కసుకుర్తి మల్లీశ్వరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్, ఏపీఓ కొక్కిలిగడ్డ నాగరాజు, ఏపీఎం భాగ్యలక్ష్మి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం 3,43,102


కానుకలు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

సింగరాయకొండ: పాతసింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. జూన్ 13 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.3,43,102 ఆదాయం వచ్చినట్లు దేవస్థాన చైర్మన్ పొమర్తి మాధవరావు తెలిపారు. హుండీ లెక్కింపును కందుకూరు దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సత్యన్నారాయణ, ఈఓ పి.కృష్ణవేణి పర్యవేక్షించారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

సీఎస్‌పురం (పామూరు): ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని కనిగిరి ఆర్డీఓ తోట అజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని నల్లమడుగుల సర్వేనంబర్ 220/1 లోని గ్రేజింగ్‌పోరంబోకు భూమిలో సుమారు 20 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన ఎస్.సామ్యేలు ఆక్రమించి ఫెన్సింగ్ వేశాడు. దీనిపై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విచారణ చేసి కనిగిరి ఆర్డీఓ అజయ్‌కుమార్ గురువారం క్షేత్రస్థాయిలో ఆక్రమిత భూమిని పరిశీలించి జేసీబీల సాయంతో ఆక్రమిత భూమి హద్దులు, ఫెన్సింగ్‌ను తొలగించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రామాపురం నుంచి గాంధీనగర్‌కు వెళ్లే రోడ్డును ఆక్రమించి సాగుచేసిన ఎర్రచందనం చెట్లను పరిశీలించి తక్షణం తొలగించాలని వారిని హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఆర్ఐ పి.శ్రీధర్‌బాబు, వీఆర్‌ఓలు కె.మాల్యాద్రి, డి.శ్రీను, సుధాకర్, నాయకులు ముడుమాల నారాయణరెడ్డి, గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


నల్లమడుగులలో భూముల ఆక్రమణలను తొలగింపును పర్యవేక్షిస్తున్న ఆర్డీఓ

సత్రానికి పూర్వ వైభవం తెస్తాం

సింగరాయకొండ: అయితా రామయ్య శ్రేష్టి సత్రానికి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తామని అయితా వెంకట సుబ్బారావు, పిచ్చయ్య, పురుషోత్తం పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్‌లోని అయితా రామయ్య శ్రేష్టి సత్రం స్థలం వద్ద గురువారం కందుకూరు దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సత్యన్నారాయణ సమక్షంలో వంశపారంపర్య ధర్మకర్తలుగా వారు ప్రమాణస్వీకారం చేశారు. సత్రం వద్ద బాటసారులకు అన్నదానం, వసతి తదితర సేవా కార్యక్రమాలు పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. వారిని ఆర్యవైశ్య నాయకులు బచ్చు కోటేశ్వరరావు, కొత్తూరి శ్రీ రంగనాయకులు, కొత్తూరి విజయకుమార్, మట్టా సుబ్బారావు, సోమిశెట్టి సురేష్, గాదంశెట్టి గుప్తా అభినందించారు. దేవస్థాన చైర్మన్ పొమర్తి మాధవరావు, ఆలయ ఈఓ పి.కృష్ణవేణి పాల్గొన్నారు.


వంశపారంపర్య ధర్మకర్తలతో ఆర్యవైశ్య నాయకులు, దేవదాయశాఖ అధికారులు

జయ జయహే మహిషాసుర మర్దిని


భైరవకోనలో ప్రత్యేక పూజల్లో అటవీశాఖాధికారులు


సీఎస్‌పురంలో అన్నపూర్ణా దేవిగా పెద్దమ్మ అమ్మవారు


పామూరులో నారాయణీ దేవి అలంకరణలో


పామూరులో మహాగణపతి హోమం నిర్వహిస్తున్న భక్తులు

సీఎస్‌పురం (పామూరు): ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మండలంలోని భైరవకోనలో దసరా శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా గురువారం ఐదవరోజు శ్రీత్రిముఖ దుర్గాదేవి అమ్మవారు మోహినీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. డీఎఫ్ఓ జి.శ్రీనివాసులు, ఎఫ్ఆర్‌ఓ కె.రామిరెడ్డిలు త్రిముఖదుర్గాదేవి, కాలభైరవేశ్వర ఆలయాల్లో పూజలు చేయగా ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, ఈఓ నర్రా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు వారికి వేద ఆశీర్వచనం చేశారు. సీఎస్‌పురంలో పెద్దమ్మ అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

పామూరు: దసరా శరన్నవరాత్రులలో భాగంగా 5వ రోజు పామూరులో వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో గురువారం వాసవీకన్యకాపరమేశ్వరీదేవి అమ్మవారు నారాయణీదేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. వల్లీభుజంగేశ్వరస్వామి ఆలయంలో వల్లీఅమ్మవారు విశిష్ట అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహాలక్ష్మమ్మ దేవస్థానంలో అమ్మవారు గజలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్లు గుర్రం వెంకటేశ్వర్లు, పశుపులేటి రఘురాం, యేల్చూరి బాలకొండలు ఆధ్వర్యంలో భక్తులకు వసతులు కల్పించారు.

కనిగిరి రూరల్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు అమ్మ వారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో జరిగిన చండీహోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల్లో కేటీఆర్ విద్యా సంస్థల అధినేత, ఆలయ ధర్మకర్త కుందురు తిరుపతిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. సాయిబాబా గుడిలో అమ్మవారు మహాచండీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మహాలక్ష్మీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు ప్రసాద్ స్వామి పర్యవేక్షణలో నిర్వహించారు. నందనమారెళ్లలో బాలకోటేశ్వరస్వామి దేవస్థానంలో అర్చకులు రామకృష్ణాశర్మ ఆధ్వర్యంలో విశిష్ట పూజలు జరిగాయి.

మహాచండీదేవిగా వల్లూరమ్మ తల్లి

టంగుటూరు: జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు ఐదో రోజు గురువారం మహాచండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రికి అమ్మవారి ఉత్సవం నిర్వహించారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసరావు, ఈఓ రమేష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. జమ్ములపాలెం, పొందూరు, టంగుటూరు గ్రామాల్లో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని చెట్టుమహాలక్ష్మమ్మ దేవస్థానంలో అమ్మవారు మహాచండీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. షిరిడి సాయిమందిర్‌లో సామూహిక లలితా సహస్ర నామ స్తోత్ర పారాయణం, కనకధారా స్తోత్ర పారాయణం, కుంకుమార్చన నిర్వహించినట్లు ఆలయ ప్రతినిధి కొల్లూరు సత్యన్నారాయణ వివరించారు.

జరుగుమల్లి: మండల పరిధిలోని కె.బిట్రగుంటలో దత్త సాయి మందిరంలో దుర్గాదేవి అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నెల్లూరు స్మార్త విద్వాన్ చండీ హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు మురళీకృష్ణ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.


వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మహాలక్ష్మి దేవిగా..


వెంకటేశ్వరస్వామి కల్యాణానికి హాజరైన భక్తులు


సింగరాయకొండలో మహాచండీదేవిగా ..


కె.బిట్రగుంటలో మహాచండీ అలంకరణలో దుర్గాదేవి

పనులకు తక్షణ ప్రతిపాదనలు ఇవ్వండి


మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశం

కనిగిరి రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మంజూరైన నిధులతో గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధుల సహకారంతో తక్షణ నివేదికలు తయారు చేయాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద చేపట్టాల్సిన రూ. 60 లక్షల నిధుల పనులకు త్వరగా ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. అనంతరం వివిధ సంక్షేమ పథకాల అమలుపై పంచాయతీల వారీగా సమీక్షించారు. ఈఓఆర్డీ అన్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు

సింగరాయకొండ: మండల కేంద్రంలో సర్వే నంబరు 656లోని సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో గురువారం తహసీల్దార్ సీహెచ్ ఉష తన సిబ్బందితో కలిసి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇటీవల కొందరు ఆ స్థలాన్ని బాగు చేయించడంతో ఆక్రమించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం జరిగింది. దీనిపై తహసీల్దార్ ఉష మాట్లాడుతూ.. సర్వే నంబరు 656లోని స్థలం ప్రభుత్వానిదన్నారు. స్థలంలో ఎవరు ప్రవేశించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు